www.prajasakti.com
ప్రజాశక్తి
ఆదివారం 13 నవంబర్ 2022
5
తిరుపతి



అన్నదానానికి రూ.50 వేలు విరాళం

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరాలయ నిత్యాన్నదానపథ తొట్టంబేడు మండలం ఈదులగుంట గ్రామానికి చెందిన పోటుకుంచి శ్రీరామ కృష్ణమూర్తి, కిరణ్మయి దంపతులు శనివారం రూ.50 వేలు విరాళంగా అందజేశారు. ఆ మొత్తాన్ని వారు చెక్కు రూపంలో స్థానిక ఎమ్మెల్యే బియ్యపు మసూద్ రెడ్డి, పాలక మండలి చైర్మన్ అంజూరు శ్రీనివాసులకు అందజేసిఅన్నదాన పథకానికి ఖర్చు చేయాల్సిందిగా కోరారు. అనంతరం దాత కుటుంబానిక ఆలయ మర్యాదలతో స్వామి అమ్మవారి దర్శనం కల్పించారు.



732వ రోజుకు చేరుకున్న నిరాహార దీక్ష

- హామీల అమలుకు రెండేళ్లుగా నిరాహార దీక్షలు చేయాలా..?
- అటవీ కార్మికుల రిలే నిరాహార దీక్ష శిబిరంలో కందారపు మురళి



వర్షంలోనూ నిరసన తెలుపుతున్న అటవీ కార్మికులు

ప్రజాశక్తి- తిరుపతి సిటీ: టీటీడీ అటవీ విభాగంలో పనిచేస్తున్న 362మంది కార్మికులను పర్మినెంట్ చేయమని రెండు సంవత్సరాల కిందట ప్రారంభించిన రిలే నిరాహారదీక్షలకు నేటితో రెండు సంవత్సరాలు పూర్తైనట్లు సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కందారపు మురళి ప్రకటించారు. రిలే నిరాహార దీక్షలు 732వ రోజుకు చేరుకున్న సందర్భంగా స్థానిక హరే రామ.. హరే కష్ణ.. రోడ్డులోని టిటిడి డిఎఫ్ఓ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమాన్ని సిఐటియు ఆధ్వర్యంలో శనివారం చేపట్టారు. జోరున కురుస్తున్న వర్షాన్ని సైతం లెక్కచేయకుండా, అటవీ కార్మికులు టిటిడి యాజమాన్యం తమకు న్యాయం చేయాలంటూ పెద్దపెట్టున నినాదాలు చేశారు. ఈసందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కందారపు మురళి మాట్లాడుతూ ఎన్నికలకు ముందు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి కార్మికులను రెగ్యులర్ చేస్తానని మాటిచ్చారని, 2019లో టీటీడీ బోర్డు 362మంది కార్మికులకు టైంస్కేలు అమలు చేస్తూ తీర్మానం చేసిందన్నారు. రాష్ట్ర హైకోర్టు సమాన పనికి సమాన వేతనం అమలు చేయమని కోరిందనిపై మూడు అమలు చేయక కార్మికులను టిటిడి యాజమాన్యం కార్పొరేషన్ లో కలిపి వేయడం దారుణమని విమర్శించారు. 362 మంది కార్మికులను పర్మినెంట్ చేయమని కోరుతుంటే, 162 మందిని పర్మినెంట్ చేసి రెండు వందల మంది పట్ల వివక్ష చూపడం దారుణమని విమర్శించారు. కొత్తకోర్కెలు ఏమీ కోరడం లేదని ఇచ్చిన హామీలు, చేసిన నిర్ణయాలను అమలు చేయమని కోరుతూ రెండేళ్లపాటు నిరాహార దీక్షలు చేయాల్సిన దౌర్భాగ్య పరిస్థితులు టిటిడిలో నెలకొనడం దారుణమని ఆయన విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం ఏరకమైన పరిశీలన చేయకుండానే వివక్షకు పాల్పడటం ఏమేరకు సమంజసమని విమర్శించారు. తక్షణం రాష్ట్ర ప్రభుత్వం, టిటిడి యాజమాన్యం అటవీ కార్మికులకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈవో ధర్మారెడ్డి ధర్మాన్ని కాపాడాలని విజ్ఞప్తి చేశారు. అటవీ కార్మికులు సాగిస్తున్న పోరాటం రెండు సంవత్సరాలు పూర్తి కావడం టీటీడీ చరిత్రలో ఒక రికార్డుగా ఆయన అభివర్ణించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా జోక్యం చేసుకొని కార్మికులందరికీ సమన్యాయం చేయాలని, సహజ న్యాయ సూత్రాలకు విరుద్ధంగా వ్యవహరించవద్దన విజ్ఞప్తిచేశారు. ఈసందర్భంగా జోరున కురుస్తున్న వర్షంలో కార్మికులు తడుస్తూ తమ నిరసన తెలియజేశారు. కార్యక్రమంలో టిటిడి అటవీ కార్మికుల యూనియన్ నేతలు సురేష్, పురుషోత్తం, మల్లి, వాసు, మునికష్ణ, కేశవులు, కష్ణ, శ్రీనివాసులు తదితరులు పెద్ద సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

మంత్రి రోజాకు నిరసన సెగ

సచివాలయానికి తాళం వేసిన జడ్పీటీసీ మురళీధర్ రెడ్డి



ప్రజాశక్తి- తిరుపతి బ్యూరో: మంత్రి ఆర్‌కె.రోజా ప్రాతినిధ్యం వహిస్తున్న నగరి నియోజకవర్గం, వడమాలపేట మండలం పత్తిపుత్తూరులో వైసిపీ విభేదాలు రచ్చకెక్కాయి. సొంత పార్టీ నేతల నుంచే నిరసన ఎదురైంది. శనివారం రాష్ట్ర పర్యాటక శాఖమంత్రి రోజా పత్తిపుత్తూరులో గడపగడపకు మనప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా రూ.35లక్షలతో నిర్మించిన నూతన సచివాలయ భవనాన్ని ప్రారంభించాల్సి ఉంది. కాగా నియోజకవర్గంలో మంత్రికి వ్యతిరేకవర్గంలో ప్రజాప్రతినిధి మురళీధర్‌రెడ్డి పెండింగ్ బిల్లులు రూ.25లక్షల రూపాయలు చెల్లిస్తేనే ప్రారంభించాలంటూ భవనానికి, గేటుకు తాళం వేశారు. రెండేడ్ల క్రితం రూ.35 లక్షల వ్యయంతో నూతన సచివాలయం పత్తిపుత్తూరుకు మంజూరైంది. నామినేషన్ మీద మురళీధర్ రెడ్డి తండ్రి కాంట్రాక్టర్‌గా గత ఆరునెలల క్రితం భవనం పూర్తి చేశారు. అయితే ఇంకా రూ.25లక్షల చెల్లించాల్సి ఉంది. ఈనేపథ్యంలో భవనానికి మురళీధర్‌రెడ్డి తాళం వేశారు. దీంతో గ్రామంలో ఉద్రిక్తత వాతావరణం ఏర్పడింది. వైసీపీకి చెందిన గ్రామస్తులు సచివాలయం వద్దకు రాగా మురళీధర్‌రెడ్డి అనుచరులు అడ్డుకోగా వెనుతిరిగారు. మంత్రి కార్యక్రమంలో సచివాలయం ప్రారంభించాల్సి ఉంది. దీంతో అధికారులు మురళీధర్‌రెడ్డి తో చర్చలు జరిపారు. ముందు జాగ్రత్త చర్యగా పోలీసులు గ్రామంలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా బలగాలను మోహరించారు. ఎంత నచ్చచెప్పినా మురళీధర్‌రెడ్డి అంగీకరించలేదు. దీంతో వైసిపీ నాయకులు తాళాలు పగులగొట్టారు. నాయకుల మధ్య వాడోపవాదాలు తోపులటలు చోటుచేసుకొన్నాయి. ఈనేపథ్యంలో పోలీసులు మురళీధర్ రెడ్డిని బలవంతంగా వాహనం లోనికి ఎక్కించి తీసుకెళ్లారు. దీంతో ఉద్రిక్తత తగ్గింది. పోలీసులు అదుపులోకి తీసుకొన్న మురళీధర్ రెడ్డిని గాజులమణ్యం పోలీస్టేషన్‌కు తరలించారు.

వైసిపీలో అందరూ కుటుంబ సభ్యులే : మంత్రి రోజా

వడమాలపేట వైసిపీలో నాయకులు, కార్యకర్తలందరూ కుటుంబ సభ్యులేనని మంత్రి రోజా చెప్పారు. పత్తిపుత్తూరులో సచివాలయ భవనాన్ని శనివారం ఆమె ప్రారంభించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ నేను ఎలాంటి రాజకీయాలు చేయడం లేదు. వారందరూ కుటుంబ సభ్యులేనని ఇలా ఎందుకు జరుగుతుందో, ఎవరు చేయిస్తున్నారో అందరికీ తలుసునని చెప్పారు. కార్యక్రమంలో మండల వైసిపీ నాయకులు పాల్గొన్నారు.

తిరుపతిలో ముసురు వాన

పెళ్లకూరు మండలంలో 65.6 మిల్లీమీటర్లు నమోదు

ప్రజాశక్తి- తిరుపతి టౌన్: బంగాళాఖాతంలో అల్పపీడనం ప్రభావంతో తిరుపతి జిల్లాలో గత రెండురోజుల నుంచి ముసురు వర్షాలు కురుస్తున్నాయి. దీంతో రోడ్లపై వర్షపునీరు చేరుకోవడంతో వాహనం వాహనాదారులు పాదచారులు ఇబ్బందులు గురయ్యారు. తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని డిఆర్ మహల్ రైల్వే అండర్ బ్రిడ్జి వెస్ట్ చర్చ్ రైల్వే అండర్ బ్రిడ్జి, రాయలచెరువు రైల్వే అండర్ బ్రిడ్జి, వర్షపునీరు చేరిపోవడంతో మున్సిపల్ కార్పొరేషన్ సిబ్బంది మాటలు పెట్టి నీటిని పంపించేసి బయటికి పంపి వేశారు. ఈ వర్షాలు వల్ల వలస కూలీలకు ఉపాధి లేక ఇబ్బందులు పడ్డారు. తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో జరుగుతున్న గృహనిర్మాణ పనులు కూడా కార్మికుల నిలిపివేశారు. పెళ్లకూరు మండలంలో అత్యధికంగా 65.6 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయింది. సత్యవేడు మండలం 57.8, తిరుపతి రూరల్ 54.6, రామచంద్రపురం 53.0, వడమాల పేట 52.2, బిఎన్.కండ్రిగ 51.6, చంద్రగిరి 51.2, తడ 44.2, ఏర్పేడు 43.6, నాగలాపురం 40.2, వరదయ్యపాలెం 40.2, పిచ్చాటూరు 40.2, బాలయ్యపల్లి 39.2, వెంకటగిరి 36.2, కేవీబి.పురం 35.4, సుళ్లూరుపేట 35.0, తిరుపతి అర్బన్ 33.6, నారాయణవనం 32.2, శ్రీకాళహస్తి 31.6, పుత్తూరు 30.4, పాకాల 30.2, రేణిగుంట 29.8, ఓజిలి 29.8, తొట్టంబేడు 29.6, చిల్లకూరు 28.4, కోట 24.2, ఎర్రవారిపాలెం 23.2, చిన్నగొట్టికల్లు 20.2, డక్కలి 19.4, గూడూరు 16.8, దొరవారి సత్రం 16.4, చిట్టమూరు 13.2, నాయుడుపేట 12.2, వాకాడు 9.6 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు అయ్యింది.

సీఐటీయూ నిరసన

ప్రజాశక్తి-తిరుపతి టౌన్: రాష్ట్రానికి ద్రోహం చేసిన ప్రధానమంత్రి మోడీ గో బ్యాక్ అంటూ ఏపీ అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ తిరుపతి జిల్లా నేతలు స్థానిక యశోదనగర్‌లోని సీఐటీయూ జిల్లా కార్యాలయంలో నిరసన తెలిపారు. ప్లకార్డులను ప్రదర్శిస్తూ ప్రధానమంత్రి మోడీ గో బ్యాక్ అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కారుసాల సుబ్బరావమ్మ మాట్లాడుతూ ప్రధానమంత్రి విశాఖ ఉక్కును కార్పొరేట్ శక్తులకు అమ్మకానికి పెట్టి ద్రోహానికి పాల్పడుతున్నారని విమర్శించారు. అమ్మకానికి పెట్టిన కేంద్ర ప్రభుత్వం తరపున ప్రధాని మోడీ విశాఖకు రావడానికి అర్హత లేదని తీవ్రంగా విమర్శించారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇస్తామని, రైల్వే జోన్ ఇస్తామని ప్రకటించి మోసం చేశారన్నారు. బీజేపీ ద్రోహానికి పాల్పడుతుంటే సమర్థించే వైఖరి వైసీపీ ప్రభుత్వం తీసుకుందని విమర్శించారు. కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు హెప్సిబా, వాణిశ్రీ, జిల్లాలోని వివిధ ప్రాజెక్టులకు చెందిన నేతలు శ్యామల, స్వరూపరాణి, రాజేశ్వరి, మునికుమారి, ప్రభావతి, పద్మలీల, హైమావతి తదితరులు పాల్గొన్నారు.

అమరరాజ స్కిల్ డెవలప్మెంట్ సెంటర్‌లో

ఉద్యోగావకాశాలకు అడ్మిషన్స్ ప్రారంభం

ప్రజాశక్తి- తిరుపతి టౌన్: అమరరాజ సంస్థ మద్దతులో, రాజన్న ట్రస్టు ఆధ్వర్యంలో 2014లో అమరరాజ స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ (ఏఆర్ఎస్‌డిసి)ని చిత్తూరు జిల్లా, పూతలపట్టు మండలం, పేటమిట్ట గ్రామంలో స్థాపించబడింది. ఇప్పటివరకు ఈసంస్థ ద్వారా 1561మంది నిరుద్యోగ యువత తమ ట్రైనింగ్ పూర్తి చేసుకున్నారు. ఇలా ట్రైనింగ్ పూర్తిచేసుకొన్న 1561మందికి అమరరాజ సంస్థలో పర్మనెంట్ ఉద్యోగావకాశం కల్పించామని రవికుమార్, డీన్, అమరరాజ స్కిల్‌డెవలప్మెంట్ సెంటర్ వారు తెలియజేశారు. ఇప్పుడు అమరరాజ స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లో 10వ తరగతి పాస్, ఫెయిల్ లేదా ఇంటర్మీడియట్ పాస్,ఫెయిల్ అయిన నిరుద్యోగ యువతి, యువకులుకి (26వబ్యాచ్) అడ్మిషన్స్ ప్రారంభించారు. ఎంపికైన విద్యార్థుకు శిక్షణాకాలంలో నెలకు రూ 7500ల నుండి రూ.11856లవరకు పరిమిత వేతనం (స్టైపెండ్) ఇవ్వనున్నట్లు తెలిపారు. ప్రతినెలా 17వ తేదీన కొత్తబ్యాచ్ ప్రారంభమవుతుందని తెలిపారు. అడ్మిషన్స్ అప్లై చేసుకోవడం కొరకు ఆఖరి తేదీ ప్రతినెలా 12వతేదీ ఇతర వివరముల కొరకు 8143825054, 9739290499, 8801369456 నెంబర్లు సంప్రదించాలని కోరారు.

ఊంజల సేవలో ఆలపించిన శోభారాజు



ప్రజాశక్తి- తిరుమల: శ్రీ వేంకటేశ్వర స్వామివారి సహస్ర దీపాలంకరణ సేవ కార్యక్రమంలో పద్మశ్రీ డాక్టర్ శోభారాజు 'వెడుకుందామా', 'తనువే తుంబురు జేసి తనివి తీరా పాడనా' అంటూ ఊంజల సేవ కార్యక్రమంలో పాటలు ఆలపించారు. అనంతరం దేవాలయ అధికారులు శోభారాజుని అర్చక స్వాములు తీర్థప్రసాదాలను అందజేశారు. కార్యక్రమానికి కీబోర్డుపై కళ్యాణ్, తబలాపై మంజూ, గాత్రంపై క్రాంతి, మురళి సహకారం అందించారు. ఈకార్యక్రమం చివరిలో ఆలయ అర్చకులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

రాష్ట్రస్థాయి చిత్రకళా శిబిరం ప్రారంభం




వర్క్‌షాప్‌ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభిస్తున్న డాక్టర్ సుకుమార్, చిత్ర కళాకారులు

ప్రజాశక్తి- క్యాంపస్, తిరుపతి టౌన్: తిరుపతి ఆర్ట్ సొసైటీవారి ఆధ్వర్యంలో నవంబర్ 12వ తేదీ 2022న తిరుపతి బాలాజీ కాలనీలోని రాళ్ళపల్లి అతిథిగృహంలో రాష్ట్రస్థాయి ఆర్ట్ క్యాంపు (పెయింటింగ్ వర్క్‌షాప్)ను డాక్టర సుకుమార్, ప్రముఖ ఆర్థోపెడిక్ వైద్యులు జ్యోతి ప్రజ్వలన గావించి ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ చిత్రకళా ఔనిత్యం గురించి తెలియజేశారు. డాక్టర్ సుకుమార్ మాట్లాడుతూ చిత్రకళ ద్వారా ప్రస్తుత పరిస్థితులను, భారతదేశం సంస్కృతి సాంప్రదాయాలను ప్రతిభింబించే విధంగా ఈ ఆర్ట్ రూపంలో తెలియజేయడానికి చిత్రకళాకారులకి ఈరోజు రేపు జరగబోయే ఈ వర్క్‌షాప్ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. చిత్రకళ అనేది కల కోసమే కాకుండా సమకాలిన సామాజిక అంశాలు సామాజికసహ ఉండే విధంగా చిత్రీకరించినట్లయితే అది సామాజిక అభివద్ధికి, మానసిక ఉల్లాసానికి తోడ్పడుతుందని పేర్కొన్నారు. రాష్ట్ర నలుమూలల నుంచి 20మంది చిత్రకళాకారులు పాల్గొన్నారు. సంస్థ అధ్యక్షులు డాక్టర్ నాగవేటి హేమాక్షి ఆచారి చిత్రకారులను భారతీయ సంస్కృతి, వారసత్వ అంశంపై రంగుల చిత్రాలను చిత్రించాలని కోరారు. ముఖ్యఅతిథి చిత్రించడానికి కావలసిన కాన్వాస్ బోర్డులు ఇతర పరికరాలను చిత్రకారులకు ఇచ్చారు. కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు డాక్టర్ నాగేటిహేమాక్షి ఆచారి, కార్యదర్శి ఈసలాపురం బాలసుబ్రమణ్యం, డాక్టర్ సుకుమారన్, విశ్రాంత జాయింట్ డైరెక్టర్, బాలల సంక్షేమశాఖ, డాక్టర్ బి.స్వాతి, ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో సూపరింటెండెంట్ హేమంతబాబు, విశ్వరూపాచారి తదితరులు పాల్గొన్నారు.

మత్తు జోగుతోంది..!

విచ్చల విడిగా డ్రగ్స్ వినియోగం



చిత్తూరులో డ్రగ్స్ ముఠాను అరెస్టు చేసినప్పుడు పోలీసులు స్వాధీనం చేసుకున్న డ్రగ్స్ (ఫైల్‌ఫోటో)

ప్రజాదృష్టి

ప్రజాశక్తి- చిత్తూరు ప్రతినిధి : జిల్లాలో మత్తు జోగుతోంది. నిన్నా మొన్నటి వరకు గంజాయి మాత్రమే అనుకుంటే ఇటీవల కాలంలో ఇది మెఫిడ్రాన్ వరకు పెరిగింది. రానున్న రోజుల్లో ఇది ఎక్కడికి వెళుతుందో తెలీని పరిస్థితి నెలకుంది. కేవలం కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులే టార్గెట్‌గా ఈ డ్రగ్స్ వ్యవహారం నడుస్తోంది. దీనిపై పోలీసులు పెద్దగా పట్టించుకోవడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఇటీవల మెఫిడ్రాన్‌కు సంబంధించిన కేసులో కొందరిని డబ్బులు తీసుకుని వదిలేసిట్లు పోలీసులపై ఆరోపణలు వస్తున్నాయి. కొందరి అక్రమ ధనార్జనకు అమాయికులైన విద్యార్థుల జీవితాలు నాశనమవుతున్నాయి. ఎన్నడూ లేనివిధంగా మెఫిడ్రాన్ డ్రగ్ ఎవరికీ తెలీకుండా చాపకింద నీరులాగా మెల్లగా చిత్తూరు, తిరుపతి వంటి నగరాలకు వెళు తోంది. దీనిపై అన్నిచోట్లా ఆశ్చర్యం వ్యక్తమవుతోంది.

ఇది వరకు జిల్లాలో నాటుసారా వ్యాపారం జోరుగా సాగేది. దీనిపై ప్రభుత్వం ఎన్ని దాడులు చేసినా దానికి ఇప్పటి వరకు పూర్తిగా కట్టడి చేయలేకపోతున్నారు. ప్రతి రోజూ ఎక్కడో ఒక చోట సారా పట్టుకున్న వార్తలు వస్తూనే ఉన్నాయి. ఇదిలా ఉంటే వైట్‌నర్ విచ్చలవిడిగా దొరుకుతోంది. తక్కువ ధరకే ఇది దొరుకుతుండడంతో పాఠశాలల పిల్లలు కూడా దీనికి బానిసగా మారుతున్నారు. దీని కోసం ఎక్కడో ఒక చోట దొంగతనాలు చేసి మరీ దీన్ని తీసుకుంటున్నారు. దీని తరువాత గంజాయి వ్యాపారం ఇటీవల బాగా పెరిగిపోయింది. ఎక్కడ చూసినా ఇది దొరుకుతోంది. ఒక్కో సమయంలో ఒక్కో బరువుతో వీటిని అక్రమ రవాణా చేస్తున్నారు.

సారాయి, వైట్నర్, మెడికల్ షాపుల్లో దొరికే కొనిరకాల మందులు, మాత్రలు, సిరప్‌లు వాడకం సాగుతూ ఉంది. అయితే ఇటీవల కాలం గంజాయి కూడా దాటి మెఫిడ్రాన్ డ్రగ్‌ను మిటాయి ఆకారంలో తయారు చేసి అమ్ముతున్నారు. వీటితో పాటు ఎల్ఎస్‌డి, సింగిల్ డిప్, డబుల్ డిప్ వంటివి కూడా అందుబాటులో ఉన్నాయని పోలీసులు చెబుతున్నారు. వీటిని మాత్రరూపంలో కూడా అమ్ముతున్నారని తెలుస్తోంది. ఇలా ఇవి రూ. మూడు నుంచి ఆరు వేల వరకు విక్రయిస్తున్నారని తెలుస్తోంది. ఇలా అనేక రకాలుగా ఉమ్మడి జిల్లా కేంద్రాలైన తిరుపతి, చిత్తూరుల్లో డ్రగ్స్ వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగుతోంది. వీటి వాడకంతో యువత మత్తు బానిసగా మారుతోంది.

నవోదయ ఫలితాల్లో విశ్వం విద్యార్థుల ప్రతిభ

ఫలితాల్లో 52మంది విద్యార్థుల ఎంపిక



ప్రజాశక్తి- క్యాంపస్: జాతీయస్థాయిలో 2022-2023 విద్యా సంవత్సరానికి జరిగిన జవహర్ నవోదయ విద్యాలయ పరీక్ష ఫలితాల్లో జిల్లా స్థాయిలో మొదటి ర్యాంకుతో పాటు మొదటి జాబితా ఫలితాల్లో 47 మంది 2వ జాబితా ఫలితాల్లో 5 మంది విశ్వం విద్యార్థులు ఎంపిక అయారు. శనివారం విడుదలయిన 2వ జాబిత ఫలితాల్లో సి.జస్వంత్, ఆర్ఎస్.సాయిశృతి, ఏ.లక్ష్మి సాత్విక్, ఎస్.గోకుల్, ఏ.నిహారికలు సీట్లు సాధించారు. మొదటి జాబితా ఫలితాల్లో 9వ తరగతికి జిల్లా స్థాయిలో అమరావతి పావన్ నరసింహ మొదటి ర్యాంకు, 6వ తరగతి ఫలితాల్లో వై.గహన్ ఆదిత్యరెడ్డి, ఎం.హిమవర్షిణి, ఎన్.సంజయ్, కే.మనోహర్ నూకసాయి, బి.చేతన్ భగత్, పీ.రాకేష్, ఈ.నితిన్ కృష్ణ తదితరులతో పాటు మొత్తం 52 మంది విశ్వం విద్యార్థులు సీట్లు సాధించారని కోచింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా రాష్ట్ర ఉపాధ్యక్షులు, విశ్వం విద్యా సంస్థల అధినేత డాక్టర్ యన్.విశ్వనాథ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులను విశ్వం విద్య సంస్థల అధినేత డాక్టర్ యన్.విశ్వనాథరెడ్డి, అకడమిక్ డైరెక్టర్ యన్.విశ్వచందన్‌రెడ్డి, కరస్పాండెంట్ యన్.తులసీ విశ్వనాథ్‌లు విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో విశ్వనాథ రెడ్డి మాట్లాడుతూ గత 32 సంవత్సరాలుగా జాతీయ స్థాయిలో జరిగే సైనిక్, నవోదయ, మిలిటరీ స్కూల్స్ వంటి పోటీ పరీక్షలకు తమసంస్థలో శిక్షణ ఇస్తూ జాతీయ స్థాయిలో ఉత్తమ ఫలితాలతో పాటు అత్యుత్తమ మార్కులు, ర్యాంకులను విశ్వం విద్యార్థులు సాధిస్తున్నట్లు తెలియచేశారు.

రాహుల్ యాత్ర చూసి మోడీకి వణుకు

కాంగ్రెస్ మాజీ ఎంపీ చింతా మోహన్

ప్రజాశక్తి- తిరుపతిటౌన్: భారత్ జోడో యాత్రలో రాహుల్ గాంధీ పాదయాత్ర చేస్తూ, లక్షల మందిని కలుస్తూ, కష్టసుఖాలను తెలుసుకుంటూ కాంగ్రెస్ పార్టీ ప్రతిష్ట, పున్నర్ వైభవం కొరకు కషిచేస్తూ ముందుకు వెళ్తున్నారు. ఈ యాత్రను చూసి బిజెపి వనవుతుందని తిరుపతి మాజీ ఎంపీ డాక్టర్ చింతామణి విమర్శించారు. శనివారం మాజీ ఎంపీ చింతమోహన్ నగరంలో కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాజీవ్ హత్య నిందితులు విడుదలలో సుప్రీంకోర్టు తీర్పు సరిలేదన్నారు. కేంద్రప్రభుత్వ వైఖరి ఆక్షేపనీయం కోర్ట్ పునర్ ఆలోచించాలన్నారు. జస్టిస్ జైన్ కమిషన్ ఇచ్చినటువంటి రిపోర్టు ప్రకారంగా చంద్రస్వామి, మాజీ పీఎం చంద్రశేఖర్ పేర్లు ప్రస్తావించడం సిబిఐ సంస్థల ద్వారా విచారణను తుంగలో తొక్కడం అన్యాయం అన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం, దర్యాప్తు సంస్థలు, సుప్రీంకోర్టుకు నివేదిక ఇవ్వాలి. ప్రధాని నరేంద్ర మోడీ రెండు రోజుల్లో నాలుగు రాష్ట్రాల పర్యటన చూస్తుంటే, భారత్ జోడో యాత్రకు బయపడి, ఆయనలో కంగారు మొదలైందన్నారు. పుణ్యక్షేత్రంలో పేదల కష్టాలు, కన్నీళ్లు తుడిచేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు టిటిడి ఆలోచించాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు యార్లపల్లి గోపి పాల్గొన్నారు.



శ్రీవారి సేవలో ప్రముఖులు

ప్రజాశక్తి- తిరుమల: తిరుమల శ్రీవారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. శనివారం ఉదయం వీఐపీ ప్రారంభ విరామదర్శన సమయంలో రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ శ్యామ్‌సుందర్, తెలంగాణ ఎమ్మెల్యే జగ్గారెడ్డిలు స్వామివారి సేవలో పాల్గొన్నారు. టిటిడి ఆలయ అధికారులు వారికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేసి శ్రీవారి తీర్థప్రసాదాలను అందజేశారు.

పోరాటాలతోనే కార్మికుల సమస్యలు పరిష్కారం

సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు హరినాథ్‌రెడ్డి

ప్రజాశక్తి- తిరుపతి సిటీ: ఎర్రజెండా పోరాటాలతోనే కార్మికుల, కర్షకుల సమస్యలు పరిష్కారం అవుతాయని సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పి.హరినాథరెడ్డి పేర్కొన్నారు. శనివారం ఉదయం తిరుపతి జిల్లా ఏఐటీయూసీ నిర్మాణ వర్క్‌షాప్‌ను సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పి.హరినాథ్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మిక వర్గం పట్ల సుప్రీంకోర్టు చొరవ తీసుకొని కనీస వేతనాలు అమలు చేయాలని తెలియపరచినప్పటికీ ప్రభుత్వాలు కోర్టు ఆదేశాలను పట్టించుకునే పరిస్థితి లేదన్నారు. కార్మికవర్గం రక్షణ కొరకు ఏర్పాటు చేయబడ్డ చట్టాలు కేవలం కాగితాలకు మాత్రమే పరిమితమవుతున్నాయన్నారు. నియమనిబంధనలను అమలు చేయవలసిన బాధ్యత అధికారులపై ఉన్నప్పటికీ ప్రభుత్వ ఒత్తిడికి భయపడి చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారని అన్నారు. ప్రభుత్వాలకు కార్మికుల పట్ల చిత్తశుద్ధి ఉంటే కార్మికచట్టాలను సక్రమంగా అమలు చేయాలంటే. కార్మిక వ్యతిరేక నాలుగు నల్ల చట్టాలను రద్దుచేసి కార్మిక వర్గాన్ని గౌరవించి వారికి సమాన పనికి సమాన వేతనాలు అమలు జరిగేలా చూడాలన్నారు. హక్కుల సాధన కోసం కార్మికులు నిరసన తెలియజేస్తే అక్రమ కేసులు పెట్టీ అరెస్టులు చేస్తున్నారని ధ్వజమెత్తారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న కార్మిక వ్యతిరేక విధానాల పై ఉధతమైన పోరాటాలు సాగించాలని పిలుపునిచ్చారు. వర్క్‌షాప్‌లో ఏఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.ఓబులేసు, సిపిఐ జిల్లా కార్యదర్శి పి మురళి, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షకార్యదర్శులు కే.రాధాకష్ణ కుమార్‌రెడ్డి, ఎన్‌డి.రవి, కేవైరాజా, చంద్రశేఖర్ రెడ్డి, సర్దార్ శివ, ఎన్.రాజు, చిన్ని రాజు, శ్రీరాములు, శివ, నాగరాణి పాల్గొన్నారు.

సచివాలయ భవనాన్ని ప్రారంభించిన మంత్రి రోజా



ప్రజాశక్తి - పుత్తూరు టౌన్: వడమాలపేట మండలం పత్రి పుత్తూరు గ్రామంలో అంచనా విలువ అక్షరాల రూ.35 లక్షలతో నూతన సచివాలయ భవనాన్ని మంత్రి ఆర్కే రోజా శనివారం ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం వారి గ్రామంలోనే అభివృద్ధి చేసుకునేందుకు సచివాలయంలో ఏర్పాటు చేసిన ఘనత మన ముఖ్యమంత్రికే దక్కిందన్నారు. ఇలాంటి ముఖ్యమంత్రి ఇంక దొరకరని కొనియాడారు. వడమాలపేట మండల ఎంపీపీ వైస్ ఎంపీపీలు, ఎంపీటీసీలు, సర్పంచులు, కో ఆప్షన్ సభ్యులు, రాష్ట్ర డైరెక్టర్లు, ప్రజా ప్రతినిధులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మండల అధికారులు సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

కరుణాకర్ కుటుంబానికి ఆర్థిక సాయం



కరుణాకరన్ భార్యకు ఇంటికి కావాల్సిన సరుకులను అందజేస్తున్న మిత్ర బృందం

ప్రజాశక్తి-పుత్తూరుటౌన్: పుత్తూరులోని ఎస్ఆర్ఎస్ జూనియర్ కళాశాలలో 1984లో పదవ తరగతి పాసైన విద్యార్థులు 38 ఏళ్ల తర్వాత ఓ ప్రైవేట్ హోటల్లో కలిశారు. ఈ సందర్భంగా వారితో కలిసి చదువుకున్న తన మిత్రుడు కరుణాకరన్ మృతి చెందాడని ఆయన కుటుంబాన్ని ఆదుకోవాలని నిర్ణయించారు. ఈ క్రమంలో శనివారం మిత్రులందరూ తమకు తోచిన నగదును సమకూర్చి కరుణాకరన్ భార్యకు ఇంటికి సరుకులను అందజేశారు. మొత్తం రూ.76వేలు సేకరించి రూ.60 వేలను మూడు సంవత్సరాలకు ఫిక్స్ డిపాజిట్ చేసి రూ.16 వేలకు ఇంటికి కావలసిన సరుకులు అందజేశారు. తోటి మిత్రుడు కుటుంబాన్ని ఆదుకోవడానికి సహకరించిన మిత్రులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. మధుసూదన్ రావు, వైయస్ గోపాల్, ధనపాల్, సుదర్శన్, మురళి (బంగారుఅంగడి), పీకే రవి, గ్యాస్ మురళి పాల్గొన్నారు.

వృద్ధాశ్రమంలో భోజనాల పంపిణీ

ప్రజాశక్తి-గూడూరు రూరల్: గూడూరు ప్రగతి సేవా సంస్థ ఆధ్వర్యంలో ప్రతి నెల రెండోవ శనివారం గూడూరులోని సాయిరాం చారిటీస్ వృద్ధాశ్రమంలో శ్రీ శ్రీ శ్రీ వెంకయ్యస్వామి పీఠం గాలిపలెం, మెడనూరు సురేష్ రెడ్డి, ఆయన సతీమణి శాంతి సహాయ సహకారాలతో మంచి రుచికరమైన భోజనం వృద్ధులకు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు కడివేటి చంద్రశేఖర్, ట్రెజరర్ కాటూరు శ్రీనివాసులు, కార్యవర్గ సభ్యులు పి.డి.కరిముల్లా, వాచ్ షాప్ రాము, కే.ఆర్.ఎం, నాగరాజు, కృష్ణా రెడ్డి, శీను, సీవీఆర్ న్యూస్ సతీష్, నిర్వాహకురాలు కల్యాణి, తదితరులు పాల్గొన్నారు.

బాలికల సైనిక్ స్కూల్లో ప్రవేశాలు

ప్రజాశక్తి - క్యాంపస్ : కర్ణాటకలోని కిట్టూర్ రాణి చెన్నమ్మ రెసిడెన్షియల్ సైనిక్ స్కూల్ ఫర్ గర్ల్స్ ఆరో తరగతిలో ప్రవేశానికి నోటిఫికేషన్ విడుదల చేసిందని కోచింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా రాష్ట్ర ఉపాధ్యక్షులు, విశ్వం విద్యాసంస్థల అధినేత డాక్టర్ ఎన్.విశ్వనాథ్ రెడ్డి తెలిపారు. 2023-2024 విద్యా సంవత్సరమునకు జాతీయ స్థాయిలో 22 జనవరి 2023న ఎంట్రెన్స్ ఎగ్జామినేషన్ నిర్వహిస్తారు, ఈ పరీక్షకు 2011 జూన్ 1 నుంచి 2013 మే 31 మధ్య జన్మించిన విద్యార్థినులు అర్హులు అని తెలిపారు. ఈ పరీక్ష 200 మార్కులకు ఉంటుంది. ఇందులో లాంగ్వేజ్ ప్రొఫిషియెన్సీ టెస్ట్ కింద ఇంగ్లీష్ నుంచి 25 ప్రశ్నలు, హిందీ నుంచి మరో 25 ప్రశ్నలు ఇస్తారు. జనరల్ మేథమెటిక్స్, మెంటల్ ఎబిలిటీ సబ్జెక్ట్ల నుంచి ఒక్కోదానిలో 75 ప్రశ్నలు ఇస్తారు. మరిన్ని వివరాలకు తిరుపతి విశ్వం ఉచిత పోటీ పరీక్షల సమాచార కేంద్రం ద్వారా, 93999 76999 / 86888 88802 ఫోన్ నంబర్లను సంప్రదించగలరు.


జగనన్న కాలనీల్లో జనసేన పరిశీలన

ప్రజాశక్తి-గూడూరు రూరల్: జనసేన కేంద్ర కమిటీ పిలుపు మేరకు గూడూరు మండలంలో ప్రభుత్వం మంజూరు చేసిన గృహనిర్మాణాలను, జగనన్న కాలనీలు, టిడ్కో ఇళ్లను ఆ పార్టీ నాయకులు శనివారం పరిశీలించారు. పట్టణంలోని గాంధీనగర్ ప్రాంతంలో ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పథకంలో భాగంగా నిర్మించి నిరుపయోగంగా ఉన్న టిడ్కో గృహాలను, నూతన కాలనీలను జనసేన పార్టీ నాయకులు పరిశీలించి స్థానికులతో చర్చించారు. కార్యక్రమంలో భాస్కర్, ఇంద్రవర్ధన్, ఓంకార్ , సాయి, రాజశేఖర్, రఘు, రాకేష్ పాల్గొన్నారు .

ప్రజాస్వామ్యం అపహాస్యం

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: వైసిపి పాలనలో ప్రజాస్వామ్యం అపహాస్యం పాలవుతోందని జనసేన ఉమ్మడి జిల్లా కార్యదర్శి అంజూరు చక్రధర్ అన్నారు. ఆ పార్టీ తిరుపతి నియోజకవర్గ ఇన్చార్జ్ కిరణ్ రాయల్ మీద అక్రమ కేసు నమోదు చేసి దౌర్జన్యంగా అరెస్టు చేయడాన్ని చక్రధర్ తీవ్రంగా ఖండించారు. శనివారం నగరికి వెళ్లి కిరణ్ రాయల్ను పరామర్శించారు. అనంతరం మాట్లాడుతూ రోజు, రోజుకూ వైసిపి ఆగడాలకు అద్దూ,ఆపు లేకుండా పోతుందన్నారు. రాజ్యాంగ విలువలను విశ్వసించే ప్రతి ఒక్కరూ దీనిని ఖండించాల్సిందేనని పిలుపు నిచ్చారు. వైసిపి నాయకులు రాజకీయ దురుద్దేశంతో కేసులు పెడితే పోలీసులు అరెస్టు చేయడం సరైన పద్ధతి కాదని మండిపడ్డారు. అధికార పార్టీ ఎన్ని కుట్రలు చేసినా, అక్రమ కేసులు పెట్టినా జనసేన కార్యకర్తలను ఆపలేరని స్పష్టం చేశారు.

త్యాగరాజన్ తేన్మొళికి డాక్టరేట్ ప్రదానం



ప్రజాశక్తి - క్యాంపస్: శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో 19, 20వ స్నాతకోత్సవంలో రాష్ట్ర గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ త్యాగరాజన్ తేన్మొళికి డాక్టరేట్ డిగ్రీ పట్టాను అందించారు. శ్రీపద్మావతి మహిళా వర్సిటీ బయో టెక్నాలజీ విభాగంలో "యాంటీ క్యాన్సర్ స్టడీస్ ఆఫ్ ఐరన్ ఆక్సైడ్ న్యానో పార్టికల్స్ బయో ఫంక్షనలైజెడ్ విత్ క్లోవ్ ఎక్స్ట్రాక్ట్ అగైనెస్ట్ ఎంసీఎఫ్ 7 బ్రెస్ట్ క్యాన్సర్ సెల్ లైన్స్ " అంశం పైన 2021 లో పీహెచ్డీ పూర్తి చేసిన డాక్టర్ త్యాగరాజన్ తేన్మొళి గవర్నర్ చేతుల మీదుగా పీహెచ్డీ డిగ్రీ పట్టా అందుకున్నారు.

ప్రజా సంక్షేమానికి పెద్ద పీట : ఎమ్మెల్యే ఆదిమూలం



ప్రజాశక్తి -సత్యవేడు: పేద ప్రజల ఆర్థిక ఉన్నతి కోసం ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేసినట్లు తిరుపతి జిల్లా సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం గుర్తు చేశారు. గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో భాగంగా శనివారం పెద్ద ఈటిపాకం సచివాలయ పరిధిలో సర్పంచ్ రూబెన్ అధ్యక్షతన ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం ఇంటింటా తిరిగి ప్రజా సంక్షేమ లబ్ధిపై ఆరా తీశారు. ముఖ్య అతిథులుగా ఎంపీపీ ప్రతిమ సునీల్ కుమార్ రెడ్డి, జెడ్పీటీసీ విజయలక్ష్మి చంద్రశేఖర్ రెడ్డి, వైసీపీ జిల్లా కార్యదర్శి అధ్యక్షులు బీరేంద్ర వర్మ, బెల్ట్ రమేష్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిమూలం మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజా సంక్షేమ పథకాలు అర్హులందరికీ అమలు జరుగుతున్నాయన్నారు. ఇతర రాష్ట్రాల్లో లేనివిధంగా రాష్ట్రంలో ఎన్నో సంక్షేమ పథకాల లబ్ధిదారుల ప్రమేయం లేకుండా నేరుగా లబ్ధిదారులకే అందుతున్న విషయాన్ని ఆయన ప్రస్తావించారు. ఇందులో భాగంగానే ప్రతి నెల ఒకటో తేదీ తలుపు తట్టి సామాజిక పింఛను సొమ్మును గ్రామవాలంటీర్లు పంపిణీ చేస్తున్నట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు సెల్వి రమణ, సరవన, సుధాకర్, పునీత్ కుమార్, రాబర్ట్, సర్పంచులు మధుసూదన్ రావు, శేఖర్, రవి రెడ్డి, గోవింద్ స్వామి, మండల పరిషత్ కో-ఆప్షన్ సభ్యులు మస్తానయ్య, వ్యవసాయ మండల స్థాయి సలహా సంఘం చైర్మన్ శ్యాం ప్రసాద్ రెడ్డి, వైఎస్ఆర్సీపీ నేతలు గోవిందస్వామి, శ్రీనివాసులు రెడ్డి,ఢిల్లీ బాబుయాదవ్, శ్రీరాములు రెడ్డి,సన్నాసయ్య,కమల్, రామచంద్ర రాజు, సోమశేఖర్,పెద్దిరెడ్డి వంశి రెడ్డి, శ్రీధర్ రెడ్డి,అజిత్, మునిశేఖర్ రెడ్డి, తహసిల్దారు సుబ్రహ్మణ్యం,ఎంపీడీవో విజయకుమారి, వైయస్ఆర్ క్రాంతి పదం ఏపిఎం స్వర్ణలత, ఉపాదా హామీ ఏపీవో భాస్కర్ అయ్యా, హౌసింగ్ ఏఈ వెంకటసుబ్బయ్య, ఐసిడిఎస్ అధికారిని దేవకుమారి, వ్యవసాయశాఖ అధికారి మురళి తదితరులు పాల్గొన్నారు.

ఏపీఎన్జీవోస్ నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక



ప్రజాశక్తి-పుత్తూరుటౌన్: ఏపీ ఎన్జీవోస్ చిత్తూరు జిల్లా నాయకుల ఆదేశాలు మేరకు పుత్తూరు తాలూకా ఏపీ ఎన్జీవోస్ అసోసియేషన్ ఎన్నికలు శనివారం ఎన్నికల అధికారిగా సుధాకర్ రెడ్డి, సహాయ ఎన్నికల అధికారిగా చలపతి నాయక్, అబ్జర్వర్గా ప్రదీప్ అధ్వర్యంలో విశ్రాంతి ఉద్యోగుల భవనంలో నిర్వహించారు. ఒక్కొక్క పదవికి ఒక్కొక్క నామినేషన్ రావడంతో ఎన్నికల అధికారి ఎన్నికలను ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ ఎన్నికలలో తాలూకా అధ్యక్షులుగా గిరి ప్రసాద్, సహాధ్యక్షులుగా లోకనాథం, కార్యదర్శిగా శశిధర్ రెడ్డి, ట్రెజర్ నాగజ్యోతి, ఉపాధ్యక్షులుగా కాత్యాయని, కృష్ణ, విజయ్ కుమార్, సంయుక్త కార్యదర్శులుగా, మునికృష్ణ, గురుస్వామి, మురళి, సుజాత ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అదేవిధంగా ఎగ్జిక్యూటివ్ మెంబర్స్గా నిరంజన్ హేమముని, దేవేంద్ర, తేజస్విని, ఢిల్లీ కుమార్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఏపీఎన్జీవో అసోసియేషన్ చిత్తూరు జిల్లా అధ్యక్షులు రాఘవులు, కార్యదర్శి రఘు, వారితోపాటు జిల్లా కార్యవర్గం పుత్తూరుకి విచ్చేసి ఎన్నికైన కార్యవర్గాన్ని అభినందిస్తూ, వారికి సంఘం ఆవశ్యకతను వివరించి దిశా నిర్దేశం చేశారు. అనంతరం నూతన కార్యవర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం చేయించారు.

ఆహారం, నీరుపై మరిన్ని ప్రయోగాలు అవశ్యం

రీసెర్చ్ డీన్ ఆచార్య విజయభాస్కరరావు



ప్రజాశక్తి - క్యాంపస్: మనం తినే ఆహారం, నీటిపై మరిన్ని ప్రయోగాలు చేయాలని, సమాజం కల్తీలేని ఆహారం, నీరు అందించే బాధ్యత మన విద్యార్థులపై పరిశోధకులు విద్యార్థులపైన ఎంతైనా ఉందని పరిశోధన సంచాలకులు ఆచార్య ఎస్.విజయభాస్కర్ రావు పేర్కొన్నారు. శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలోని హోమ్ సైన్స్ విభాగం దక్కన్ ఎడ్యుకేషనల్ సొసైటీ వారి సంయుక్త ఆధ్వర్యంలో రెండు రోజుల వర్క్షాప్ శుక్రవారం ముగిసింది. ఈ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు సమాజంలో మనం తినే ఆహారం, తాగునీరు అనేక రకాల క్రిమి, కీటకాలు చేరి పాడవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పర్యావరణ కాలుష్యం కారణంగా ఆహారం, నీరు కలుషితమవుతున్నాయన్నారు. పరిశోధకులు, విద్యార్థులు నీరు, ఆహారం వంటి పదార్థాలలో కల్తీ లేకుండా ఉండేటట్లు అవగాహన చేసుకునే విధంగా వర్క్షాప్ నిర్వహించి నందుకు నిర్వాహకులను అభినందించారు. డైరెక్టర్ డా.మంజుల, వర్క్షాప్ కన్వీనర్లు డాక్టర్ కెవి.సుచరిత, డాక్టర్ సచిన్ కేద్కర్, డా. సోమశేఖర్, అడ్వకేట్ సోమశేఖర్, మహేష్, సంతోష్, దీప, విద్యార్థులు పాల్గొన్నారు.



అన్ని కేసులకు ఒక్క చోటే పరిష్కారం



ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: లోక్ అదాలత్లో ఒకచోటే అన్ని కేసులకు పరిష్కారం దొరుకుతుందని శ్రీకాళహస్తి సీనియర్ సివిల్ జడ్జి బేబీ రాణి అన్నారు. స్థానిక శ్రీకాళహస్తి కోర్టు సముదాయంలో శనివారం జాతీయ లోక్ అధాలత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. రాజీ మార్గం- రాజమార్గంలో కక్షిదారులతో ప్రత్యక్ష పద్ధతిలో కేసుల పరిష్కార పద్ధతే బాగుంటుందని న్యాయమూర్తి తెలిపారు. అనంతరం మొదటి కోర్టు ఆవరణలో వైద్యశిబిరాన్ని, ఐసిడిఎస్ శాఖ పోష్టికాహార ఎగ్జిబిషన్ను ఏర్పాటు చేశారు. దిశా చట్టం, సైబర్ క్రైమ్ గురించి అవగాహన కల్పించారు. అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



పుత్తూరు టౌన్: రాజీమార్గమే రాజమార్గమని పుత్తూరు ఇన్ఛార్జి సీనియర్ సివిల్ జడ్జి, మండల న్యా11య సేవాధికారిక సంస్థ అధ్యక్షులు ఎన్ శిరీష్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జాతీయ లోక్ అదాలత్ను స్థానిక కోర్టు ఆవరణలో నిర్వహించారు. సమావేశంలో జూనియర్ సివిల్ జడ్జి లీలా శ్యాంసుందరి, అదనపు జూనియర్ సివిల్ జడ్జి గోపాలకష్ణ, న్యాయవాదులు పాల్గొన్నారు.

నాయుడుపేట: నాయుడుపేటలోని సివిల్ కోర్టులో శనివారం మెగా లోక్ అదాలత్ జడ్జి పి.సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో నాయుడుపేట బార్ అసోసియేషన్ అధ్యక్షులు పార్థసారథిరెడ్డి, ఏపీపీ స్వాతిరెడ్డి, న్యాయవాదులు, సీఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

'అవంతి' నుంచి గ్రామాలను రక్షించండి



ప్రజాశక్తి-వరదయ్యపాలెం: పరిశ్రమలోని వ్యర్థ నీటిని పంట పొలాల కాలువలలో కలుపుతున్నారని.. వెంటనే ఆపాలని కోరుతూ సీఎల్ఎం పల్లి, తలారివెట్టు సర్పంచుల ఆధ్వర్యంలో శనివారం పరిశ్రమ ఎదుట ఆందోళన చేపట్టారు. కాంబాకం పంచాయతీలోని అవంతి చర్మ పరిశ్రమ వారు ప్రాణాంతక రసాయన వ్యర్థాలతో జలవనరులను కలుషితం చేస్తున్నారని రైతులు వాపోయారు. అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండు చేశారు. ప్రమాదం నుంచి వారిని కాపాడాలని సీపీఎం సత్యవేడు నియోజకవర్గ ఇన్ఛార్జి దాసరి జనార్దన్ డిమాండు చేశారు.

ఆధునిక విద్యకు ఆధ్యుడు అబ్దుల్ కలాం

ప్రజాశక్తి - క్యాంపస్ : భారతదేశంలో ఆధునిక విద్యకు పునాదులు వేసిన ఆధ్యుడు మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ అని ఎస్వీయు క్యాంపస్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు షకీనమ్మ పేర్కొన్నారు. శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో నిర్వహించే క్యాంపస్ పాఠశాలలో జాతీయ విద్యా దినోత్సవాన్ని మౌలానా అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించడం ద్వారా జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకుంటారన్నారు. దేశంలో విద్యా సంస్కరణలకు విశిష్టమైన కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వీధులు జలమయం..!



ప్రజాశక్తి-పిచ్చాటూరు: మండలంలోని ఎస్ఎస్బీపేట గ్రామ పంచాయతీలోని తోపుకాలనీలో శుక్రవారం నుంచి కురుస్తున్న కుండపోత వర్షానికి దారులన్నీ జలమయ మయ్యాయి. గ్రామంలోని మురుగునీటి కాలువలు సక్రమంగా లేకపోవడంతో వీధులపై నీరు నిలిచిపోయాయి. దీంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. శాశ్వత పరిష్కారం చూపకుంటే ప్రభుత్వ కార్యాలయాల ఎదుట పెద్దఎత్తున ధర్నాలు చేస్తామని గ్రామస్థులు తెలిపారు.

బిఎన్కండ్రిగలో కుండపోత వర్షం

ప్రజాశక్తి-బిఎన్కండ్రిగ: మండలంలో గత మూడురోజులుగా కుండపోత వర్షం కురవడంతో రైతులు నష్టంలో కూరుకు పోతున్నారు. ఇప్పుడిప్పుడే వేస్తున్న వరినాట్లు, మిరప, వేరుశనగ పొలాల్లో నీరు చేరి కుళ్లిపోయే పరిస్థితి నెలకొంది. వర్షం ఇలాగే రెండు రోజులపాటు విడవకుండా పడితే అప్పుల పాలయ్యే అవకాశం ఉంటుందని రైతులు వాపోతున్నారు. ప్రభుత్వ అధికారులు ఎప్పటికప్పుడు ఇబ్బందులు లేకుండా ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలని కోరుతున్నారు. మండలంలో రైతులు అధికారులను కోరుతున్నారు.

నేలకొరిగిన విద్యుత్ స్తంభం

విద్యుత్ అంతరాయం



ప్రజాశక్తి -బాలాయపల్లి: తుపాను కారణంగా శనివారం తెల్లవారుజామున వీచిన ఈదురు గాలులకు మండలంలోని నాయుడు చెరువు కండ్రిగలో విద్యుత్ స్తంభం నేలకొరిగింది. అలాగే మండల కేంద్రంలో ఉన్న విద్యుత్ సబ్ స్టేషన్ మరమ్మతులకు గురికావడంతో విద్యుత్ అంతరాయం కలిగింది. తహశీల్దార్ అజ్మతుల ఖాన్ చొరవ తీసుకుని విద్యుత్ శాఖ ఏఈ జహీర్ అహ్మద్ ఖాన్లు వెంటనే నాయుడు చెరువు కండ్రిగ వద్ద కూలిన విద్యుత్ స్తంభం పునఃనిర్మాణం చేపట్టి విద్యుత్ విడుదల చేశారు.

కుటుంబ సభ్యులు భయపడేలా ఈడ్చుకెళ్లారు



ప్రజాశక్తి - తిరుపతి(మంగళం): రాజకీయంగా తనను ఎదుర్కోలేక మంత్రి రోజా కుట్రపూరితంగా అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ పోలీసులతో అక్రమ అరెస్టులు చేయిస్తున్నారని, కుటుంబ సభ్యులు భయపడేలా నెంబర్ ప్లేట్ లేని వాహనంలో తనను ఈడ్చుకెళ్లారని జనసేన పార్టీ తిరుపతి అసెంబ్లీ ఇన్ఛార్జి కిరణ్ రాయల్ ఆవేదన వ్యక్తం చేశారు. అధికారం ఉందని పోలీసులతో మంత్రి రోజా అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారని, నా ఈ అక్రమ అరెస్టు రాష్ట్రవ్యాప్తంగా వైసీపీ పాలనను మరోసారి ప్రజలకు తెలియ చెప్పిందన్నారు. బెయిల్ ద్వారా విడుదలైన కిరణ్ రాయల్ తిరుపతిలోని ఓ ప్రైవేట్ హోటల్లో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. పోలీసులు ఐపిసి సెక్షన్లను కాకుండా వైసీపీ సెక్షన్లను అమలు చేస్తున్నారని పోలీసుల తీరును ఎద్దేవా చేశారు. సమావేశంలో జనసేన పార్టీ పట్టణ అధ్యక్షుడు రాజారెడ్డి , మహిళా నేతలు ఆకేపాటి సుభాషిణి, వినుత కోట, వనజమ్మ, బాబ్జి, మధుబాబు తదితరులు పాల్గొన్నారు.

పేదలకు ఇళ్ల పట్టాలివ్వాలని పెద్దిరెడ్డికి వినతి

ప్రజాశక్తి-రొంపిచెర్ల: పేదలకు ఇంటి పట్టాలు ఇవ్వాలని రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని తిరుపతిలో రొంపిచెర్ల మండలం వైసీపీ బీసీసెల్ అధ్యక్షులు కోటా వెంకటరమణ కోరారు. మండలంలోని బొమ్మయ్యగారిపల్లి పంచాయితీలోని ఫజులుపేటలో ఇళ్ల పట్టాల కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారని తెలిపారు. స్పందించిన మంత్రి తహసీల్దార్ మొరాషావలికి ఫోన్ చేసి ఫజులుపేటలో ప్రజలకు పట్టాలు ఇవ్వాలని ఆదేశించారు. అలాగే పలు సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు.



భార్య ఆత్మహత్య కేసులో భర్త అరెస్ట్

ప్రజాశక్తి - ఓజిలి : భార్య ఆత్మహత్య కేసులో భర్తతోపాటు మరొక నిందితురాలను పోలీసులు అదుపులో తీసుకొని అరెస్ట్ చేశారు. నాయుడుపేట రూరల్ సర్కిల్ పరిధిలోని ఓజిలి పోలీస్ స్టేషన్లో విలేకరుల సమావేశంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ వై.విసోమయ్య, స్థానిక ఎస్ఐ దారం. ఆదిలక్ష్మి మాట్లాడుతూ ఓజిలి మండలంలోని రాజుపాలెం గ్రామంలో భర్త వేధింపులు తాళలేక కడివేటి శ్రీలేఖ (21) ఆత్మహత్య చేసుకున్నట్లు మృతురాలు తల్లి రాజేశ్వరి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి కడివేటి చక్రతేజ, చిల్లకూరు కృష్ణమ్మ అదుపులో తీసుకుని విచారణ చేపట్టగా గత నాలుగు నెలలు క్రితం భార్య భర్తల మధ్య మనస్పర్థలు రావడంతో భార్య పుట్టింటికి వెళ్లిపోయిందని తెలిపారు. అనంతరం కాపురానికి వస్తానని భర్తను వేడుకోగా కడివేటి చక్రతేజ ఆమెను అనుమానించి మానసిక క్షోభకు గురి చేయడంతో మృతురాలు శ్రీలేఖ నవంబర్ 9వ తేదీ మధ్యాహ్నం రెండు గంటల ప్రాంతంలో ఆత్మహత్య చేసుకోవడం జరిగిందని తెలిపారు. నిందితులపై కేసు నమోదు చేసి కోర్టుకు హాజరు పరుస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఏఎస్ఐ రాధమ్మ, హెడ్ కానిస్టేబుల్ మధు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఎర్రచందనం స్వాధీనం- పదిమంది అరెస్టు



ప్రజాశక్తి-యర్రావారిపాలెం: ఎర్రచందనం స్వాధీనం చేసుకుని ఎనిమిది మంది స్మగ్లర్లను అరెస్టు చేసిన సంఘటన శనివారం యర్రావారిపాలెం మండలంలో జరిగింది. సీఐ తులసీరామ్, ఎస్ఐ వెంకటేశ్వర్లు కథనం మేరకు.. పోలీసులకు అందిన రహస్య సమాచారంతో తమ సిబ్బందితో కలిసి శనివారం ఉదయం మండలంలోని ఎల్లమంద క్రాస్ వద్ద తనిఖీలు నిర్వహించారు. రెండు ఆటోలు, ద్విచక్రవాహనం, ఆరు ఎర్రచందనం దుంగలతోపాటు 10 మంది స్మగ్లర్లను పట్టుకున్నారు. ఇందులో ఎనిమిది మంది తమిళనాడుకు చెందినవారు కాగా.. ఇద్దరు తిరుపతి చుట్టుపక్కల గ్రామాలకు చెందిన వారుగా పోలీసులు గుర్తించారు. వీరిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

'అమర'లో రూ.499లకే డయాబెటిస్ ప్యాకేజీ

ప్రజాశక్తి-రేణిగుంట: కడప రోడ్డు మార్గంలోని కరకంబాడి దగ్గర అమరా హస్పిటల్లో నవంబర్ 14న ప్రపంచ మధుమేహ దినోత్సవం సందర్భంగా రూ.499కి ఈ ప్యాకేజీని అందిస్తున్నట్లు అమర హస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ రమాదేవి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగానే ఈ ప్యాకేజీని ఏడు రోజులపాటు అందిస్తున్నట్లు తెలిపారు. గత సంవత్సరం ఈ ప్యాకేజీకి విశేష స్పందన లభించిందని తెలిపారు. కాబట్టి ఈ సంవత్సరం కూడా రూ.499లకు ఫాస్టింగ్ బ్లడ్ షుగర్ షుగర్, పీపీబీఎస్, హెచ్బిఎ1సి సీరం క్రియాటిన్, యూరిన్, రొటీన్ పరీక్షలు అలాగే డాక్టర్ కన్సేలేషన్ను కూడా చేస్తున్నట్లు డాక్టర్ హరిత, వరుణ్ తెలియజేశారు. ఈ ప్యాకేజీ నవంబర్ 14 నుండి 30వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు ప్రతి ఒక్కరు దీన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

అక్రమ కళాశాలలపై చర్యలు తీసుకోండి

విద్యార్థి సంఘాలు



ప్రజాశక్తి - క్యాంపస్ : తిరుపతి నగరంలో గ్రామీణ ప్రాంతాలలో కళాశాలల పేరుతో నగరంలో ఎటువంటి అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న కళాశాలపై తీసుకోవాలని విద్యార్థి సంఘాల నేతలు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా శనివారం తిరుపతిలోని ఆర్డీవో కార్యాలయంలో ఆర్ ఐ ఓ కు విద్యార్థి సంఘాల నేతలు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో ఏర్పాటు చేయవలసిన కళాశాలల పేరుతో నగరంలో ఆ కళాశాలలను నిర్వహించడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. కొన్ని కళాశాలలకు సరైన భవనాలు కానీ, కళాశాల బోర్డులు గానీ, ఇతర కనీస సదుపాయాలు గానీ లేకుండా నిర్వహించడం బాధాకరమన్నారు. వెంటనే అటువంటి అనైతిక కళాశాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘాల నేతలు మహేంద్ర నాయక్, జనార్ధన్, మల్లికార్జున, శ్రీధర్, సుకుమార్, జావిద్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో మహిళ మృతి



ప్రజాశక్తి-చిల్లకూరు: విద్యుదాఘాతంతో మహిళ మృతిచెందిన సంఘటన చిల్లకూరు మండలం బల్లాల్ గ్రామంలో శనివారం జరిగింది. బాధిత కుటుంబ సభ్యుల కథనం మేరకు.. శుక్రవారం ప్రియాంక మినరల్స్ యజమని సుభద్రాదేవి తన సిబ్బందితో వెళ్లి గ్రామస్తులను బెదిరించడంతో చెరుకూరు కామక్షమ్మ తనకున్న ఎకరా పొలం కూడా మైనింగ్కు అప్పగించారన్న బాధతో కొడుకుకు సమాచారం అందించింది. మనస్తాపానికి గురైన ఆమె ఏదో ఆలోచనలతో పడిబట్టలు ఆరేస్తూ విద్యుదాఘాతానికి గురై మృతిచెందింది. ఈ విషయమై కుటుంబ సభ్యులు తహశీల్దారును వివరణ కోరడంతో ఆ ప్రాంతంలో మైనింగ్ కోసం ఎలాంటి ఎన్వోసీలు ఇవ్వలేదని తెలిపారు. బెదిరించిన ప్రియాంక మినరల్స్ యజమానిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సీపీఎం నాయకులు డిమాండు చేశారు.

మహారాజశ్రీ పీలేరు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
I.A. No. 378/2018
O.S.No. 115 of 2018

M.విశ్వనాథ. ...పిటిషనర్/వాది
M.నాగరాజయ్య ...రెస్పాండెంట్/ ప్రతివాది

రెస్పాండెంట్/ప్రతివాదికి నోటీసు

M. నాగరాజయ్య, S/o రాజన్న, నివాసం: వులసలవాండ్ల పల్లి, H/o ఎగవూరు, దిగవూరు పోస్ట్, చిన్నగొట్టిగల్లు మండలం, చిత్తూరు జిల్లా, (ప్రస్తుతం తిరుపతి జిల్లా).

పై పిటిషనర్ దాఖలు చేసిన పై పిటిషనులో మీ నోటీసు నిమిత్తమై పై కేసును తేది: 25-11-2022వ న వాయిదా వేసిఉన్నారు, కావున మీరు నేరుగా కాని లేదా న్యాయవాది ద్వారా కాని పై కోర్టులో 25-11-2022 తేదీన ఉదయం 10.30 గంటలకు హాజరై మీ వాదనలను తెలుపుకొనవలె ను, లేని యడల మీ పరోక్షమున తీర్పు ఇవ్వబడునని తెలియచేయడమైనది.

//BY ORDER OF COURT//
G.ఈశ్వర్ రెడ్డి,
న్యాయవాది, పీలేరు.

IN THE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE, CUM, FCM PUTTUR
I.A. NO. 302 /2021
O.S.NO. 80 /2021

BETWEEN
1. A. PARIMALA
2. K. HEMALATHA
...Petitioners/Plaintiffs
AND
1. K. MUNI KRISHNAIAH & others
...Respondents/Defendants

NOTICE TO THE RESPONDENTS NO.5&6
RESPONDENTS NO. 5 & 6. HG.21-11-2022.

R.5)D. BHULAKSHMI Wlo D. Srinivasulu, Hindu, aged about 34 years. residing at Door No.19-8-1A, R.C. Road, Dasari Matam Area, Tirupathi Post, Tirupathi, Chittoor District. A.P. Now Tirupati District.
R.6) GOWARI W/o Suresh, Hindu, aged about 26 years.residing at Rayalacheruvu Village, Kuppam Baduru Post,Ramachandra Puram Mandalam, and Chittoor District. A.P.Now Tirupati District. A.P.
Sir, Please take notice that the above case in LA.No.302/2021 in O.S.No.80/2021 is posted for your appearance on.21-11-2021. If you have got any objection you may appear before this court at 10-30A.M. On either in person or through an advocate and file your objection. If you fail to do so, the matter will be decided exparte.

V.M. NARENDRA KUMAR, B.A., B.L
V.M.N. KUMAR, B.Com., LLB.,
G. GURUNATH, LLB.,
Advocates For Petitioners,
Door. No.11/107, N.G.O. Colony, PUTTUR.

IN THE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE, CUM, FCM PUTTUR
O.S.NO. 80 /2021

BETWEEN
1. A. PARIMALA
2. K. HEMALATHA
...Plaintiffs
AND
1. K. MUNI KRISHNAIAH & others
...Defendants

SUMMONS TO THE DEFENDANTS NO.5 &6
DEFENDANT NO. 5 & 6. HG.21-11-2022.

D.5)D. BHULAKSHMI Wlo D. Srinivasulu, Hindu, aged about 34 years. residing at Door No.19-8-1A,R.C. Road, Dasari Matam Area, Tirupathi Post,Tirupathi, Chittoor District. A.P. Now Tirupati District.
D.6) GOWARI W/o Suresh, Hindu, aged about 26 years.residing at Rayalacheruvu Village, Kuppam Baduru Post,Ramachandra Puram Mandalam, and Chittoor District. A.P.Now Tirupati District. A.P.
Sir, Please take notice that the above case in O.S.No.80/2021 is posted for your appearance on. 21-11-2022. It you have got any objection you may appear before this court at 10-30 A.M. On either in person or through an advocate and file your objection. If you fail to do so, the matter will be decided exparte.

V.M. NARENDRA KUMAR, B.A., B.L
V.M.N. KUMAR, B.Com., LLB.,
G. GURUNATH, L.L.B.,
Advocates For Plaintiffs,
Door. No.11/107, N.G.O. Colony, PUTTUR.

మహారాజశ్రీ పీలేరు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S.No. 115 of 2018

M.విశ్వనాథ. ...పిటిషనర్/వాది
M.నాగరాజయ్య ...రెస్పాండెంట్/ ప్రతివాది

ప్రతివాదికి దావా సమన్లు

M. నాగరాజయ్య. S/o రాజన్న, నివాసం: వులసలవాండ్ల పల్లి, H/o ఎగవూరు, దిగవూరు పోస్ట్, చిన్నగొట్టిగల్లు మండలం, చిత్తూరు జిల్లా, (ప్రస్తుతం తిరుపతి జిల్లా)

యీ దావాలో పరిహారం నిమిత్తం మీద చేసి యుండుటవలన స్వతహాగాగాని, సంపూర్ణముగా సంజాయిషి పొందిన అన్ని ప్రశ్నలకు ఉత్తరములు చెప్పగూడిన ప్లీడరుద్వారాగాని, అట్లే అన్ని ప్రశ్నలకు వుత్తరము చెప్పగూడిన కూడా వచ్చే ఏదో ఒక మనిషి ద్వారా గాని సదరు దావాకు ప్రత్యుత్తరము చెప్పగలందులకు 2022 సం. నవంబరు నెల 25 తేదీన 10-30 గంటలకు యీ కోర్టులో హాజరుగుటకున్న మరియు ఈ సమసుతో పంపిన ప్లెయింటు కాపి ననుసరించి ఆ రోజు న మీరు ఈ దావాలో సంజాయిషీ చెప్పు అటెన్ స్టేటుమెంట్ ఈ సమను ముట్టిన 30 రోజులలోగా దాఖలు చేయుటకున్న, మరియు ఆరోజున మీరు ఆధారపడనటువంటిన్ని, మీ ఆధీనములో నున్నటు వంటిన్నీ మీ ప్రతివాదమునకు గానీ, మినహాయింపు వాదనకు గాని Counter Claimగాని, అవసరమైన సమస్త దస్తావేజులు దాఖలు చేయుటకున్నూ, మరియు మీ ఆధీనములో నున్నను, లేకున్నను మీరు మీ ప్రతివాదన మినహాయింపు Counter Claimలకు ఆధారపడు సమస్త దస్తావేజుల జాబితాలో మీ రిటెన్ స్టేట్మెంటుకు అనుబంధముగా, చేర్చుటకు, ఆదేశించటమైనది. పై చెప్పబడ్డ దినమందు నీవు హాజరుగాకుండా తప్పిపోయే యెడల నీ పరోక్షమందు ఆ వాజ్యమును విమర్శ చేసి తీర్మానించటమగునని మీరు తెలుకోవలసినది.

//BY ORDER OF COURT//
G.ఈశ్వర్ రెడ్డి,
న్యాయవాది, పీలేరు.